### బిఆర్‌ఎస్ హయాంలో కేవలం
# రూ.4,17లక్షల కోట్ల అప్పు

### కాంగ్రెస్‌కు రూ. 1700 కోట్ల మిగులు బడ్జెట్‌ను అప్పగించాం
### శాసనసభలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీశ్‌రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్‌ఎస్ పదేళ్ల హయాంలో రూ.4.17లక్షల కోట్లు మాత్రమేనని బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ తన్నీరు హరీశ్ రావు అన్నారు. బిఆర్‌ఎస్ దిగిపోయే సమయానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి రూ.1700కోట్ల మిగులు బడ్జెట్‌గా అప్పగించామన్నారు. శాసనసభలో 'రాష్ట్ర రుణాల'పై గురువారం జరిగిన స్వల్పకాలిక చర్చలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం గురుకుల మెస్‌చార్జీలను పెంచలేదని భట్టివిక్రమార్క అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. తాము పెంచలేదని ప్రభుత్వం రుజువు చేస్తే తాను తన ఎంఎల్‌ఎ పదవికి స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా చేస్తానని, భట్టి చెప్పింది అబద్ధమని తేలితే ఆయన తన పదవికి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి రూ.87వేల కోట్ల అప్పును తమ హయాంలో చేశామని అదనంగా చూపిస్తున్నారన్నారు. అవుటర్ రింగ్ రోడ్ టెండర్లను రద్దు చేసి, ఆ తర్వాత విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతులను నొక్కి అక్రమ కేసులు పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ నైజంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా భూములను విక్రయించకుండా టిజిఐఐసి ద్వారావిక్రయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు బీమాకు 2018–19లో రూ.883 కోట్లు, 2019–20లో రూ.950 కోట్లు, 2020–21లో రూ.1456 కోట్లు, 2021–22లో రూ.1166 కోట్లు, 2022–23లో రూ.1139కోట్లను చెల్లించిందని వివరించారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,27,208 కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు.

### గురుకులాల అభివృద్ధికి నిర్మాణాత్మక
# సలహాలు, సూచనలు ఇవ్వాలి

### పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** గురుకులాల అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సభ్యులు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాలని శాసనమండలి వేదికగా బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గురుకులాలు, హాస్టళ్లలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు.గురువారం శాసన మండలిలో గురుకులాలు, పాఠశాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై జరిగిన సల్పకాలక చర్చపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకులాలు, పాఠశాలల్లో చోటు చేసుకున్న పుడ్ పాయిజన్ ఘటనలు తీవ్ర ఆందోళన కలిగించాయని, వీటి నివారణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పాఠశాల, గురుకులాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లకు అదేశాలు జారీ చేయడంతో పాటు పుడ్ కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. అదేవిధంగా ఇక్కడ పని చేస్తున్న అధికారులు తమ ఇంటిని, పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో అదే జాగ్రత్తలు గురుకులాలు, హాస్టళ్లను చూసుకోవాలని, ఇకమీదట ఏలాంటి తప్పు జరిగినా ఉపేక్షించబోమని స్పష్టమైన ఆదేశాలను ఇచ్చామని తెలిపారు. శాసనమండలి వేదికగా గురుకులాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించే విధంగా సభ్యులందరూ నిర్మాణత్మకమైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ చర్చలో సభ్యులు సత్యవతి రాథోడ్, టి.జీవన్‌రెడ్డి మిర్జా రియాజుల్ హసన్ ఇఫెంది, ఎవిఎన్‌రెడ్డి, ఎ.నర్సిరెడ్డి, రఘోత్తమరెడ్డి, ఎస్.వాణీదేవి, బల్మూరి వెంకట్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విమానాశ్రయంలో తెలంగాణ పర్యాటక
# సమాచార కేంద్రం ప్రారంభం

### మంత్రి జూపల్లి కృష్ణారావు




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేందుకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ఆవిష్కరణలు శ్రీకారం చుడుతుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ పర్యాటక సమాచార కేంద్రాన్ని మంత్రి జూపల్లి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పర్యాటక శాఖ చేపడుతున్న సంస్కరణలో భాగంగా పర్యాటకులకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన వారసత్వ ప్రదేశాలు, సుసంపన్నమైన సాంసకృతిక వైవిధ్యం, అబ్బురపరిచే ప్రకృతి దృశ్యాలను సందర్శించేందుకు వచ్చే దేశీయ, విదేశీయ సందర్శకుల కోసం రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలు, హరిత హోటల్స్, టూర్ ప్యాకేజీలు, రిజర్వేషన్, వెళ్లే మార్గాలు (రూట్ మ్యాప్) వంటి సమాచారాన్ని అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమాచార కేంద్రంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 10 గంటల వరకు సందర్శకులకు సేవలు అందుబాటులో ఉంటాయి.ఇప్పటికే పర్యాటక సంస్థ బషీర్ బాగ్, బేగంపేట టూరిజం ప్లాజా, కూకట్ పల్లి, సికింద్రాబాద్ యాత్రినివాస్, శిల్పారామంతో పాటు ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో సమాచార, రిజర్వేషన్ కేంద్రాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, గద్వాల్ ఎంఎల్‌ఎ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మెనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ సంచాలకులు జెండగే హనుమంతు కొండిబా, జిఎంఆర్ సిఇఒ ప్రదీప్ ఫణిక్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



### నేడు జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ
# వజ్రోత్సవాలు ప్రారంభం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** యూనివర్సిటీలో ఆవిష్కరించిన పలు వరి రకాలను దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఉపయోగించడం రాష్ట్రానికి గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో జరగనున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, ఇతర ఉన్నతాధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ వజ్రోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అనాటి దివంగత భారత ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1955 జనవరి 6న రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేయగా, నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయంగా అంకుర్పారణ చేశారని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారని, రైతులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ వజ్రోత్సవాలకు గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ, సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆడిటోరియంను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్యదర్శి ఎపిసి రఘునందన్ రావు, కమిషన్ బి.గోపి తదితరులు పాల్గొన్నారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటుకు ఎఐఆర్‌ఎఫ్ పోరాటం

### ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా జరిగిన ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో ఎఐఆర్‌ఎఫ్ సికింద్రాబాద్ జోన్‌లో కూడా మజ్దూర్ యూనియన్ అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మజ్దూర్ యూనియన్ కేంద్ర కార్యాలయం నుండి రైల్ నిలయం వరకు వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మీశ్రా, సికింద్రాబాద్ జోన్ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్ రావు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ శివగోపాల్ మీశ్రా మాట్లాడుతూ... 8వ వేతన సంఘం అమలు చేసే వరకు పోరాటం పోరాటం చేస్తామని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం పని చేశాం కాబట్టే దేశంలోనే అత్యధికముగా 13 జోన్‌లలో కార్మికులు గెలిపించి దేశంలో నెంబర్ వన్ ట్రేడ్ యూనియన్‌గా ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్‌కు పట్టం కట్టారని అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.
రిట్రక్ష రింగ్‌లో కార్మికులకు మెరుగైన పదోన్నతులు దక్కేలా కృషి చేస్తామని అన్నారు. యునైటెడ్ పెన్షన్ స్కీంలో మార్పులు వచ్చేలా చేస్తామని పాత పెన్షన్ స్కీమ్ మాదిరి అవకాశాలు కలిగేలా చేస్తామని అన్నారు. దేశంలో నెంబర్ వన్ యూనియన్‌గా గెలిపించిందుకు కార్మకులకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంకు హాజరైన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో మజ్దూర్ యూనియన్ అత్యధిక ఓట్లతో గెలిచినందుకు యూనియన్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ శంకర్ రావు, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఉదయభాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, భారతే, రామకృష్ణ, జోనల్ కోశాధికారి సరోజినీరెడ్డి, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్, హైదరాబాద్ డివిజనల్ సెక్రెటరీ కృష్ణా, ఇడిబి డివిజనల్ సెక్రెటరీ సంజీవయ్య,వర్క్ షాపు డివిజనల్ సెక్రెటరీ బుచ్చి రెడ్డి, డివిజనల్ ప్రెసిడెంట్ లు వరప్రసాద్, ఖాజబాబ, మంజులత,సిసియాస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి పాల్గొన్నారు.

### రోడ్డుప్రమాదంలో గాయపడిన
# కానిస్టేబుల్‌కు రూ.8 లక్షల చెక్కు

### ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరి కిరణ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విధినిర్వహణలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ సురేందర్ కుటుంబానికి అండదండలుగా ఉంటామని ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్ అన్నారు. గురువారం నాంపల్లి లోని ఆబ్కారీ భవన్‌లో కానిస్టేబుల్ తల్లి అనంతమ్మ, తండ్రి వై.కిష్టయ్యకు ఎక్సైజ్ అధికారులు తెలంగాణ ఎక్సైజ్ డైరెక్టర్ చెవ్వూరు హరి కిరణ్ చేతుల మీదుగా రూ.8,02,177 చెక్కును అందించారు.ఈ సందర్భంగా హరికిరణ్ మాట్లాడుతూ.. సురేందర్ కోలుకునే వరకు తమ సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. బాలనగర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌కు చెందిన వై.సురేందర్ వికారాబాద్‌లో డిప్టేషన్‌పై విధులు నిర్వహిస్తూ నవంబర్ ఒకటవ తేదీన విధులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వస్తుండగా కారు ఢీ కొట్టడంతో కాలు మూడు ముక్కలైంది. చెక్కు పంపిణి కార్యక్రమంలో రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.ధశరథ్, అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ వికారాబాద్, శంషాబాద్, సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్లు విజయ భాస్కర్ గౌడ్, కృష్ణ ప్రియ, ఉజ్వలరెడ్డిలతోపాటు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల సంగం అధ్యక్షుడు రాజి రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి, ప్రధాన కార్యదార్శి మల్లేష్, కోశాధికారి వినయ్‌లు ఉన్నారు.

### పెనుగొండ లక్ష్మీనారాయణకు
# అరసం అభినందనలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రఖ్యాత రచయిత, అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీ నారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల అరసం హైదరాబాద్ శాఖ హర్షం వ్యక్తం చేసింది. అరసంలో పెనుగొండ లక్ష్మీ నారాయణ అనేక బాధ్యతలు నిర్వహించి, 2023లో అరసం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందారని, ఆయన రచించిన దీపిక పుస్తకానికి పురస్కారం లభించడం అభ్యుదయ రచయితల సంఘానికి గర్వకారణమని అరసం కొనియాడారు. 1972లో 'సమిధ' అనే కవితతో రచన ప్రస్థానాన్ని ప్రారంభించారని, ఆయన తొలి గ్రంథం 2004లో ప్రచురితమైందని తెలిపారు. 'విదిత' 2014లో 'దీపిక' 2021లో ప్రచురణలు జరిగాయని తెలిపారు. ఈ అవార్డు లభించింది తనకు కాదని అరసంకు దక్కినట్లుగా గర్విస్తున్నామని పెనుగొండ లక్ష్మీ నారాయణ పేర్కొడం గమనార్హమని అరసం హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు సూర్య ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కొకైన్‌తో పట్టుబడ్డ ఫొటోగ్రాఫర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వృత్తి ఫొటోగ్రాఫర్.. చేసేది మాత్రం డ్రగ్స్ వ్యాపారం.. షార్ట్ ఫిలిం ఫోటోగ్రాఫర్, డ్రగ్స్ అమ్మకాలతో రెండు చేతుల డబ్బులు సంపాదించాలని భావించి చివరకు డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ.. ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ పోలీసులకు పట్టుబడిన ఉదంతం ఇది. జూబ్లిలి హిల్స్, బంజారాహిల్స్‌లో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గురువారం సాయంత్రం 11.5 గ్రాముల కోకైన్‌ను పట్టుకున్నారు. జూబ్లిలిహిల్స్ రోడ్డు నెంబరు 7లో ఇద్దరు వ్యక్తులు గోవా నుంచి తీసుకు వచ్చిన కోకైన్‌ను అమ్మకాలకు ప్రయత్నాలు చేస్తు ఉండగా ఎస్‌టిఎఫ్ సిఐ బిక్షారెడ్డి, ఎస్ఐలు బాలరాజు, సంధ్యా సిబ్బంది కలిసి ఇద్దరిని పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న 11.5 గ్రాముల కోకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గోవా నుంచి 12 గ్రాముల కోకైన్ ను రూ.6 వేలకు గ్రాము చొప్పున కొనుగోలు చేసి హైదరాబాద్‌లో రూ. 14 వేలకు గ్రాము చొప్పున అమ్మకాలు జరుపతున్నట్లు నిందితుల విచారణలో తేలింది. పట్టుబడిన కోకైన్, ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లు కలిసి రూ.2.11 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. కోకైన్ డ్రగ్స్‌ను పట్టుకున్న ఎస్‌టి ఎఫ్ టీమ్లో సిఐ, ఎస్ఐలతోపాటు కానిస్టేబుళ్లు మహేశ్వర్, శ్రీనివాసరెడ్డి, సుమ, ప్రసన్న, కౌశిక్, హనిష్, శంకర్లు ఉన్నారు.



# నేడు ఆటో డ్రైవర్ల 'చలో అసెంబ్లీ'

### తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జెఎసి పిలుపు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న ఆటోడ్రైవర్ల 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జెఎసి ప్రకటించింది. వేలాది మంది ఆటో కార్మికులు ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుండి ఆటో డ్రైవర్ల భారీ ప్రదర్శనతో అసెంబ్లీ ముట్టడికి ర్యాలీగా బయలు దేరుతామని జెఎసి వెల్లడించింది. జెఎసి నేతలు బి.వెంకటేశం (ఎఐటియుసి), ఎం.ఎ.సలీం, ఎండి.నజీర్ (యుటిఎడబ్ల్యూఎ), వి.మారయ్య, ఎస్.రాంకిషన్ (బిఆర్‌టియు), ఎ.సత్తిరెడ్డి (టిఎడిఎస్), వి.ప్రవీణ్ (టియుసిఐ), సిహెచ్.జంగయ్య, ఎస్.అశోక్, మల్లికార్జున్ (ఎఐటియుసి) లక్ష్మణ్ (సిఐటియు) గురువారం మీడియాతో మాట్లాడారు. ఆటో డ్రైవర్లకు ఇది జీవన్మరణ పోరాటమని, లాటీలు, తూటాలు తగిలినా వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని వారు అన్నారు. ఆటో కార్మికులపై సిఎం రేవంత్‌రెడ్డి మొండి వైఖరిని వీడాలని వారు కోరారు.

### రైల్వే ప్రయాణికుల భద్రతకు
# సమన్వయం తప్పనిసరి

### పోలీసులకు రైల్వే బోర్డు చైర్మన్ సతీశ్‌కుమార్

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైల్వే ప్రయాణికుల భద్రత, వారి ఫిర్యాదులు, కేసుల నమోదుపై ప్రత్యేక దృష్టిసారించేందుకు రాష్ట్ర పోలీసు బలగాలు (జిఆర్‌పి), ఆర్‌పిఎఫ్ మధ్య సమన్వయ విధానం తప్పనిసరి అని రైల్వే బోర్డు చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీశ్‌కుమార్ సూచించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) సమన్వయంతో రైల్వే మంత్రిత్వ శాఖతో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన జిఆర్‌పి ఉన్నత అధికారుల 5వ అఖిల భారత ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ నన్హే ఫరిష్తే, ఆపరేషన్ ఆహాత్, మేరి సహేలి వంటి వివిధ కార్యక్రమాల ద్వారా రైల్వేలో మహిళలు, పిల్లల రక్షణకు ఆర్‌పిఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్‌పిఎఫ్ డిజి మనోజ్ యాదవ్ మాట్లాడుతూ పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు, ముఖ్యంగా ప్రయాణికుల నేరాలను పరిష్కరించడానికి భద్రతా మౌలిక సదుపాయాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.



### అక్రమ నిర్మాణాలపై చర్యలు
# ఎందుకు తీసుకోవడం లేదు?

### జిహెచ్‌ఎంసి కమిషనర్‌ను ప్రశ్నించిన హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి) పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు నాన్చుడి వైఖరిని ఎందుకు అనుసరిస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేస్తే అధికారులు పట్టించుకోవడం లేదని తప్పుపట్టింది. దీంతో ప్రజలు కోర్టులను ఆశ్రయిస్తున్నారంది. అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా ఎందుకు రాజీ పడుతున్నారని ప్రశ్నించింది. టోలిచౌకిలో కూల్చివేతలపై దాఖలైన పిటిషన్ను జస్టిస్ లక్ష్మణ్ విచారణ సందర్భంగా పైవిధంగా ప్రశ్నించారు. విచారణకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ స్వయంగా హాజరయ్యారు.తాను, జీహెచ్‌ఎంసీ కేసును రాజీ చేసుకున్నామని పిటిషనర్ చెప్పడాన్ని తప్పుపట్టింది. ఈనెల 22లోగా జీహెచ్‌ఎంసీ తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే లేకుండా
# చెక్కుల పంపిణీ వద్దు

### అధికారులకు హైకోర్టు ఆదేశాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ స్థానిక ఎమ్మెల్యే మాధవరం శివయ్య కృష్ణారావు హాజరుకాకుండా ఎలాంటి చెక్కులను పంపిణీ చేయరాదంటూ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిసి, మైనారిటీ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయిన బండి రమేశ్ ఆధ్వర్యంలో అధికారులు చెక్కుల పంపిణీ చేపట్టడాన్ని సవాలు చేస్తూ మాధవరం కృష్ణారావు వేసిన పిటిషన్ను జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు విని పిస్తూ సంక్షేమ పథకాల అమల్లో భాగంగా కూకట్పల్లి డివిజన్ ఆర్డీవో, కూకట్పల్లి, బాలానగర్ తహసిల్దార్లు స్థానిక ఎమ్మెల్యే అయిన పిటిషనర్కు ఆహ్వానం ఇవ్వకుండా, కాంగ్రెస్కు చెందిన బండి రమేశ్ను ఆహ్వానిస్తున్నారన్నారు. బండి రమేశ్ సమక్షంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతోందన్నారు. 2016లో జారీ అయిన జీవోలు 18, 25 ప్రకారం సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే భాగస్వామ్యం ఉండాలని స్పష్టమైన మార్గదర్శకాలు న్నాయని తెలిపారు. ఈ మార్గదర్శకాలకు విరుద్ధంగా స్థానిక ఎమ్మెల్యేలను విస్మరించి అధికార పార్టీ నేతలను ఆహ్వానిస్తున్నారన్నారు. దీనిపై వివరణ తీసుకోవడానికి గడువు కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లేకుండా ఏరకమైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయరాదని అధికారులకు ఆదేశిస్తూ విచారణను ఈనెల 23కు వాయిదా వేశారు.

# మోహన్‌బాబుకు లభించని ఊరట

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మంచు మోహన్‌బాబు, ఆయన కొడుకు మనోజ్ మధ్య వివాదాన్ని కరేజీకి వెళ్లిన విలేకరిపై మోహన్‌బాబు దాడి చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణ ఈనెల 23న జరిగే వరకు ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న ఆయన లాయర్ వినతిని తిరస్కరించింది. ఇరుపక్షాల వాదనలు గురువారం పూర్తయ్యాయి. మోహన్‌బాబు దుబాయ్ పారిపోయారని విలేకరి తరఫు లాయర్ చెప్పడంపై స్పందించిన హైకోర్టు, మోహన్‌బాబు ప్రయాణ వివరాలతో శుక్రవారం అఫిడవిట్ వేయాలంది.

# ఫోన్‌ట్యాపింగ్ నిందితుడి కేసులో వాదనలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు అదనపు రిటైర్డు ఎస్పీ ఎన్.భుజంగరావుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలనే పిటిష్న గురువారం హైకోర్టులో వాదనలు జరిగాయి. దర్యాప్తు పూర్తయినందున మధ్యంతర బెయిల్ ఉత్తర్వులను కొనసాగించాలని ఆయన లాయర్ కోరారు. అనారోగ్యంతో ఉన్నారని చెప్పారు. బెయిల్ ఇస్తే కేసుపై ప్రభావం పడుతుందని పోలీసుల వాదన. బెయిల్ ఇస్తే సాక్ష్యాధారాలు తారుమారు అవుతాయని చెప్పారు. శుక్రవారం వాదనలు జరుగుతాయి.

# 30లోగా పరిహారం చెల్లించండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గోపాలపురం వాటర్ ట్యాంకు, పాఠశాల, బస్టాండ్ నిర్మాణం కోసం సేకరించిన భూమి యజమానికి ఈనెల 30లోగా పరిహారం చెలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవో, ఎంపీడీఓ, తహసిల్దార్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ పరిహారం చెల్లించని పక్షంలో వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించించింది. వివరణపై హైకోర్టు సంతృప్తి చెందకపోతే జైలుకు పంపాల్సి ఉంటుందని హెచ్చరించింది. వాటర్ట్యాంకు, పాఠశాల, బస్టాండ్ నిర్మాణం కోసం సేకరించి 1.36 ఎకరాల భూమికి మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలంటూ 2022 ఆగస్టులో ఇచ్చిన తీర్పును అమలు చేయకపోవడంతో గోపాలపురానికి చెందిన రహీముద్దీన్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బి.విజయ్సేన్రెడ్డి విచారణ చేపట్టారు. 86 ఏళ్ల వృద్ధుడి భూమిని తీసుకుని, హైకోర్టు ఆదేశించినా పరిహారం చెల్లించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఆర్డీవో నవంబరు 13న ప్రకటించిన అవార్డు మొత్తాన్ని ఈనెల 30లోగా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

# విచారణను ఎదుర్కోవాల్సిందే

### బిజెపి ఎంపికి ఎదురుదెబ్బ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపికి చెందిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవిన్ద్ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో దాఖలైన కేసులను కొట్టివేసేందుకు హైకోర్టు నిరాకరించింది. నాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్రావును కించపరచేలా విలేకరుల సమావేశంలో మాట్లాడారంటూ నమోదైన పోలీసు కేసులను కొట్టివేయాలంటూ ధర్మపురి వేసిన పిటిషన్ను కొట్టివేసింది. కేసీఆర్ను దూషించారంటూ అరవిన్ద్ బంజారాహిల్స్, అబిడ్స్ పోలీసు స్టేషన్లలో నమోదైన మూడు కేసుల విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. విచారణకు హాజరు మినహాయింపు ఇచ్చింది. ఒక వేళ హాజరు అవసరమని భావించి కింది కోర్టు ఆదేశాలు జారీ చేస్తే హాజరుకావాలని స్పష్టం చేసింది. తనపై కేసులను కొట్టివేయాలని ధర్మపురి అరవింద్ వేర్వేరుగా దాఖలు చేసిన మూడు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. విలేకరుల సమావేశంలో కేసీఆర్ను కించపరస్తూ దూషించిన అరవిన్ద్ పోలీసులకు ముగ్గురు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మేరకు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్లో రెండు, అబిడ్స్ పోలీసు స్టేషన్లో మరో కేసు నమోదైంది. ఈ కేసులను కొట్టివేయాలని కోరుతూ అరవింద్ వేర్వేరుగా మూడు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారించిన జస్టిస్ కె.లక్ష్మణ్ పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. నమోదైన కేసుల్లో ఆరోపణల తీవ్రత నేపథ్యంలో కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని పేర్కొన్నారు. అయితే హాజరు మినహాయింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# మహారాష్ట్రలో ఉల్లి రైతుల ఆందోళన

### నాసిక్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో వేలం నిలిపివేత
### ఎగుమతులపై లెవీ ఎత్తివేయాలి డిప్యూటీ సిఎం అజిత్ పవార్

**నాసిక్ :** ఉల్లి ధరలు పడిపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మహారాష్ట్ర నాసిక్ జిల్లాలో ఉన్న అతిపెద్ద 'లాసల్ మార్కెట్' అయిన లాసల్‌గావ్ ఏపీఎంసీలో గురువారం కొద్దిసేపు ఉల్లిపాయల వేలం నిలిపివేశారు. ఉల్లిపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని ఎత్తివేయాలని, క్వింటాల్‌కు రూ.1000 నుంచి రూ.1200 సాయం అందించాలని ఏపీఎంసీ అధికారులను రైతులు డిమాండ్ చేశారు. దేశంలో గత కొన్ని రోజులుగా ఉల్లి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. అయితే లాసల్‌గావ్ అగ్రికల్చర్ ప్రొడ్యూస్ మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ)లో ధరలు భారీగా పడిపోవడంతో ఉల్లి రైతులు వేలం నిలిపివేసి నిరసన తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. గురువారం ఏపీఎంసీకి వేలం కోసం సుమారు 1500 ఉల్లిపాయల వాహనాలు వచ్చాయి. ఉదయం సెషన్‌లో క్వింటాల్‌కు కనిష్ట ధర రూ.800, గరిష్టంగా రూ.2,900, క్వింటాల్‌కు సగటున రూ.1,900 ధర పలికినట్లు అధికారులు తెలిపారు. వేలం ప్రారంభం కాగానే వేలం నిర్వాహకులు క్వింటాల్‌కు రూ.1200 నుంచి రూ.1500 వరకు ధరలను ప్రకటించారు. దీంతో ఆగ్రహించిన రైతులు వేలాన్ని నిలిపివేశారు.
తర్వాత ధరలు స్వల్పంగా మెరుగుపడ్డాయి. సుమారు అరగంట తర్వాత రైతులు ఆందోళన విరమించడంతో వేలం తిరిగి ప్రారంభమైనట్లు అధికారులు వెల్లడించారు. కాగా ఉల్లి ఎగుమతులపై 20 శాతం లెవీని ఎత్తివేసి సాగుదారులకు ఉపశమనం కల్పించాలని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు.నాసిక్ ఉల్లి రైతుల సమస్యలను ఎత్తిచూపారు. 'ఇక్కడ (నాసిక్‌లో) పండించే ఉల్లిపాయలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు సరఫరా కావడంతో పాటు పెద్ద మొత్తంలో ఎగుమతి అవుతాయి ఈ రోజు వరకు వేసవి దిగుబడి ఉల్లి నిల్వలు అయిపోయాయి. తాజా పంట మహారాష్ట్రలోని వివిధ మార్కెట్ కమిటీలకు చేరుకుంది' అని పవార్ లేఖలో పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఉల్లి నిల్వలు రావడంతో రైతులకు కనీస మద్దతు ధర లభించడం లేదు. రైతులు తమ ఉత్పత్తులను చాలా తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పవార్ పేర్కొన్నారు. ఉల్లిని క్వింటాల్‌కు సగటున రూ.2,400 చొప్పున విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అకాల వర్షాలు, మారుతున్న వాతావరణం కారణంగా ఇప్పటికే ఉల్లి రైతుల ఆదాయానికి భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఉత్పత్తి ధర కంటే తక్కువ ధర వచ్చేలా చేస్తే ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** కాలనీల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఎస్‌కేటి నగర్ కాలనీల్లో గణేష్ ఎలక్ట్రికల్స్ నుంచి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం రోడ్డు గుంతలు పడిన రోడ్డు జిహెచ్‌ఎంసి ఏఇ రాజ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ గుంతలుగా మారిన రోడ్డును త్వలోనే మరమత్తులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, పార్టీ నాయకులు శంకరయ్య గౌడ్, వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రయాణీకలను సురక్షితంగా గమ్యం చేర్చాటానికి చర్యలు చేపట్టాలని ఆర్టీసి డిప్యూటీ రిజినల్ మేనేజర్ సుచిరిత సిబ్బందికి సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపోను ఆమె తనిఖీ చేసి ప్రయాణీకుల ప్రాంగణంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలతో పాటు మూత్రశాల, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. శీతాకాలంలో తెల్లవారుజామూ సమయంలో మంచు కురుస్తుందని, ఎలాంటి ప్రమాద సంఘటనలు జరుగకుండా సురక్షితంగా ప్రయాణికులను గమ్యం చేరేలా చూడాలని ఆర్‌టిసి సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకట నర్సప్ప,ఆర్టీసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ



**ప్రజాపక్షం/కొందుర్గు:** పేదల పక్షాన పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య అన్నారు. గురువారం జిల్లేడ్‌చౌదరిగూడ మండల కేంద్రంలోని తహాశీల్దార్ ఆవరణలో సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను సిపిఐ మండల కార్యదర్శి జిల్లెళ్ల వెంకటేష్ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు గ్రామ గ్రామానికి, గడపగడపకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఎం కృష్ణ, కె లింగం, చిన్నయ్య, నాయకులు వీరేశం, అంజయ్య, చంద్రమ్మ, జంగమ్మ పాల్గొన్నారు.

## పార్టీ గొప్పతనాన్ని చాటాలి

ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ



**ప్రజాపక్షం/మొయినాబాద్ :** వాడవాడల్లో భారత కమ్యూనిస్టు పార్టీ గొప్పతనాన్ని చాటి చెప్పాలని ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ 100 వసంతాల పోస్టర్‌ను ఆ పార్టీ మండల కార్యదర్శి కె శ్రీనివాస్‌తో కలిసి సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమం లో బిఓసి జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల ప్రభాకర్, పుల్లగల్లా మల్లేష్, రాజు, వడ్ల రాములు, చెడిగడి యశోద, చడి గడి రాజు, కటికే లక్ష్మణ్, తూర్పు నరసింహులు, చాకలి రవి, బాలరాజు గౌడ్ వెంకటేష్, సిహెచ్ బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందిన వీరేందర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/కేశంపేట:** రాజకీయంతో పాటు న్యాయవాద వృత్తిలో ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి తాండ్ర వీరేందర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండలం పాపిరెడ్డిగూడలో తాండ్ర వీరేందర్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దశాబ్దాల కాలం పాటు వీరేందర్‌రెడ్డి ఇటు రాజకీయాల్లో, అటు న్యాయవాద వృత్తిలో ప్రజలకు సేవలను అందించారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో కీలకంగా పనిచేశారని కొనియాడారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, మాజీ మంతి శంకర్‌రావు, మాజీ ఎంఎల్‌ఏలు భీష్వ కిష్టయ్య, ఇందిర తదితరులు వీరేందర్‌రెడ్డికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మార్కెట్ చైర్మన్ అనితారెడ్డి, మిధున్‌రెడ్డి, నాయకులు శివశంకర్‌గౌడ్, యాదయ్యయాదవ్, కాశీనాథ్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సూర్యప్రకాష్, గూడ వీరేష్, శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్ పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో పోలీస్‌స్టేషన్

సిపికి మేయర్ చిగిరింత పారిజాత వినతి



**ప్రజాపక్షం/సరూర్‌నగర్:** బడంగ్‌పేట్‌లో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని రాచకొండ కమిషనరేట్‌లో సిపి సుధీర్‌బాబును కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ్మారెడ్డి కోరారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్‌లో సిపి సుధీర్‌బాబుని మేయర్ కలిశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజాఅవసరాల దృష్ట్యా పోలీస్ స్టేషను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవల కౌన్సిల్‌లో తీర్మానం చేసిన లేఖను కమిషనర్‌కు అందజేసినట్లు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో నైపుణ్యం సాధించవచ్చు



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:** విద్యార్థులు క్రీడలతో మరింత నైపుణ్యం సాధించవచ్చునని హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్‌కుమార్ తెలిపారు. ఆక్స్ ఫర్డ్ స్కూల్ లింగంపల్లి శాఖ 26 వ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని చందానగర్ పిజెఆర్ స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమానికి హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ హాజరయ్యారు. గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానంతో పాటు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలల రీజినల్ ఇంచార్జీ ఆరోగ్యరెడ్డి, ప్రిన్సిపాల్ మాలిన్ బీ, ప్రశాంతి, నస్రీన్, స్వాతి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు



**ప్రజాపక్షం/సరూర్‌నగర్:** రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లోని కూరగాయల మార్కెట్ ముందు ఫుడ్ పాత్ పై ఏర్పాటు చేసిన పండ్లు కూరగాయల బండ్లను తొలగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫుట్ పాత్ పై బండ్లను ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/రంగారెడ్డిప్రతినిధి :** నేడు రేపు, జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం వ్యవసాయ కార్యదర్శి, ఎపిసి ఎం.రఘునందన్‌రావు, కమిషనర్ బి.గోపిలతో కలిసి మంత్రి రాజేంద్రనగర్‌లోని పిజెటిఎయు స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆడిటోరియంను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫసర్ అల్దాస్ జానయ్య, ఇతర ఉన్నతాధికారులు జరుగుతున్న ఏర్పాట్లను మంత్రికి వివారించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళా రైతులు కూర్చోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాల నిర్వహణలో సమయపాలన పాటించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకి ఉపయోగపడేలా ఆవరణలో అనువైన ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ, ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి పర్యటన, ప్రసంగ కార్యక్రమాల్లో సమయపాలన పాటించాలని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## 22న మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల యూనియన్ రాష్ట్ర నిర్మాణ మహాసభలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్(ఎఐటియుసి) రాష్ట్ర నిర్మాణ మహాసభలు ఈనెల 22న హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేంపావని, ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. ఈ మహాసభలో జాతీయ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ అధ్యక్షురాలు డా.బి.వి.విజయలక్ష్మి, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్రాజ్, ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మాలు పాల్గొంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేంపావని, ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, గౌరవాధ్యక్షురాలు డి.కమలారెడ్డిలు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఈ పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు ఇప్పటికీ గౌరవ వేతనం కేవలం రూ.1000 మాత్రమే చెల్లిస్తున్నారని, ఎఐటియుసి నాయకత్వంలోని యూనియన్ చేసిన పోరాటాలు, ఆందోళనలు, సమ్మెల ఫలితంగా నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం వేతనం రూ.2వేలు అదనంగా ఇస్తామని ప్రకటించినప్పటికీ నేటికి అరకొరగానే చెల్లించుతున్నారు. వంట కార్మికులకు మెస్ బిల్లు చెల్లింపుల్లో జరుగుతున్న ఆలస్యానికి, కోడిగుడ్లకు ప్రభుత్వం చెల్లిస్తున్న ధర రూ.5 సరిపోక అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు. రాష్ట్రంలో 26 వేలు పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న సుమారు 54,201 మంది మహిళా వంట కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. నిర్మాణ మహాసభల్లో వంట కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డాక్టర్ బిఆర్‌అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా గురువారం సికింద్రాబాద్ సీతాఫల్ మండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అంబేద్కర్‌ను అవమానిస్తే సహించబోమని హెచ్చరించారు. అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, జోగు రాములు, రమేష్, శ్రీహరి, తోకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/కొత్తూరు :** ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. గురువారం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వేను పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో సాంకేతిక సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రణాళిక బద్ధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా అధికారులు లబ్ధిదారులను గుర్తించి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం పెంజర్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించా 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకొని చిన్నారులతో మాట్లాడి, కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది విద్యార్థులకు వస్తున్నారు..అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికను పరిశీలించారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రానికి ఎంతమంది రోగులు వస్తున్నారు, సకాలంలో మందులు ఇస్తున్నారా..లేదా అనే విషయాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య ఉప కేంద్రంలో ఎక్కువగా ఆపరేషన్ కేసులు ఎక్కువగా ఉన్నాయని గుర్తించి స్థానిక వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసవాలు నార్మల్ అయ్యే విధంగా చూడాలని, ఈ విషయంపై నివేధిక ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే సకాలంలో పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కొత్తూరు ఎంపిడిఓకు సూచించారు. కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి లీనా, ఎంపిడిఓ అరుందతి, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మీ, సురేందర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ఉజ్వల భవిష్యత్‌కు క్రీడలు

గురుకులాల రాష్ట్ర ఆర్థిక విభాగం అదనపు కార్యదర్శి కిరణ్మయి



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు క్రీడలు ఎంతో సహకరిస్తాయని సాంఘీక సంక్షేమ గురుకులాల రాష్ట్ర ఆర్థిక విభాగం అదనపు కార్యదర్శి కిరణ్మయి అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకులం ప్రాంగణంలో 10వ రాష్ట్ర స్థాయి క్రీడలను షాద్‌నగర్ ఏసిపి రంగస్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదనపు కార్యదర్శి కిరణ్మయి మాట్లాడుతూ క్రీడలు మానసిక విశ్వాసాన్ని పెంచుతామని, క్రీడలతోనే విశ్వాసం, క్రమ శిక్షణ, నాయకత్వ లక్షణాలను వస్తాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న పోటీ తత్వాన్ని బయటకు తీసినప్పుడే నాయకత్వ లక్షణాలను బయటకు వచ్చేందుకు అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యంశాలను శ్రద్ధగా నేర్చుకుంటే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎసిపి రంగస్వామి మాట్లాడుతూ క్రీడలతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈనెల 21వ తేది వరకు నిర్వహించనున్న ఈ క్రీడల్లో అన్ని ఏర్పాట్లు చేశామని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యులత వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, బాల్‌రాజ్ గౌడ్, నవీన్, క్రీడా నిర్వాహకులు రూతోమణి, చందర్, ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

## ఐటిఎం వర్సిటీలో ప్రవేశాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** దేశంలోనే ప్రతిష్ఠాత్మక ఐటిఎం యూనివర్సిటీలో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు వర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ రవిశర్మ, కో–ఆర్డినేటర్ అశిష్ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఐటిఎం యూనివర్సిటీ గత 27 ఏండ్ల నుంచి నడుస్తున్నదన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు అడ్మిషన్స్ కోసం ఫోన్ నంబర్ల 9988816777, 9059897692 ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో స్మార్ట్ చాయిస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ కృష్ణమూర్తి, బాల తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వానికి అనుహ్య స్పందన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం సికింద్రాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాలలో సభ్యత్వ నమోదు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాలకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పార్టీకి పునర్‌వైభవం తీసుకవచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సికింద్రాబాద్ నాయకులు పి.అశోక్, ఎన్.జగదీష్ గౌడ్, విక్రమ్, ప్రసాద్, విజయ్ కుమార్, అంబర్ పేట నాయకులు ఓ. వెంకటేశ్ చౌదరి, బాను ప్రకాష్, సత్యనారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మత్స్య సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి'



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** రాష్ట్రంలో ప్రాథమిక, జిల్లా మత్స్యకార సహకార సంఘాల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని మేడ్చల్, హనుమకొండ జిల్లాల మత్స్యకార సహకార సంఘం (డిఎఫ్‌సిఎస్) అధ్యక్షులు మన్నె రాజు, బుస్స మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. సమావేశంలో డిఎఫ్‌సిఎస్ జిల్లాల అధ్యక్షులు వి.ఆంజనేయులు (నాగర్‌కర్నూల్), టి.గోపాల్ (గద్వాల్,) పొట్ట బాలరాజు (వనపర్తి), ఎస్.సోమయ్య (వరంగల్), బాల రంగం (సిద్దిపేట), కె.నర్సయ్య (పెద్దపల్లి) పాల్గొన్నారు.

## కాస్మోటిక్ డెంటిస్ట్రీ, టీత్ జ్యూయలరీ ప్రారంభం




**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** జంట నగరాల ప్రజలకు కాస్మోటిక్ డెంటీస్ట్రీ, టీత్ జ్యూయలరీ సేవలు అందుబాటులోకి వచ్చినట్టు ఓషన్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ పి.ప్రసాద్ తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ విదేశాల్లో లభ్యమయ్యే ఈ అరుదైన ట్రీట్‌మెంట్‌ను మాదాపూర్‌లోని దుర్గంచెరువు రోడ్డులో ఉన్న ఓషన్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్‌లో అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో బాలీవుడ్ స్టార్స్ దానీబోస్, స్నేహా షా, ఎఫ్‌టిసి అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి పివిఎస్ వర్మ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై వ్యాఖ్యలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్,

షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అమర్యాదగా మాట్లాడిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి నేతలకు దళితుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.





### దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

**ఎల్‌బి నగర్ :** రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తన పదవిని వెంటనే రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చేప్పాలని రోడ్డు డెవలఫ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, ఎల్‌బి నగర్ కాంగ్రెస్ నాయకులు ముద్దగొని రామ్మోహన్ గౌడ్, జిహెచ్‌ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఎల్‌బి నగర్ రింగ్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తి చేసి, అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగాన్ని అగౌరవపరిచిందన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్ నామవాచకాన్ని అవమానిస్తూ పార్లమెంట్‌లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమన్నారు. దళితులకు రాజ్యాంగం రక్షణ కవచం, అలాంటి రక్షణ కవచాన్ని తొలగించే కుట్ర జరుగుతందని తెలిపారు. అంబేద్కర్‌ను ద్వేషించడం అంటే భారతదేశ ప్రజాస్వామ్య లౌకికవాద భావజాలం మీద దాడి అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు పన్యాల జైపాల్‌రెడ్డి, గణేష్ నాయక్, బుడ్డ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు బండ సురేందర్‌రెడ్డి, నాయకులు మల్లారపు షాలిని, తులసి, శ్రీనివాస్‌గౌడ్, సుజాతరెడ్డి, అరుణ, మక్సుద్, గుర్రం శ్యామ్ చరణ్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, ఇరిగి రమేష్, మథిన్ షరిఫ్, జోగి, రాములు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## నాగారం మున్సిపాలిటీ 'చేంజ్ మేకర్స్ అవార్డు'

ప్రజాపక్షం/నాగారం : చేంజ్ మేకర్స్ కన్‌క్లేవ్ కార్యక్రమంలో చేంజ్ మేకర్స్ అవార్డును నాగారం మున్సిపాలిటీ అందుకుంది. 2021 నుండి 2024 స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ప్రదర్శన చేయడం, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు,సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన మున్సిపాలిటీలకు సిఎస్ఇ,ఎంఒహెచ్‌యూఎ సంయుక్తంగా ఢిల్లీలో సిఎస్‌ఈ డైరెక్టర్ డాక్టర్ సునీతసరైన్ చేతుల మీదుగా అవార్డును పర్యావరణ ఇంజనీర్ ప్రశాంత్ అందుకున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/నాగారం : నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులు,శివసాయి ఎన్‌క్లేవ్‌లో సిసి రోడ్డు పనులు మున్సిపల్ సాధారణ నిధులతో పనులకు స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్‌తో కలిసి చైర్మన్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్,నాయకులు అన్నంరాజు శ్రీనివాస్,కాలనీ ప్రతినిధులు కొండా జంగారెడ్డి, సత్తయ్య, నాగార్జున, వేణుగోపాల్, రవీంద్రబాబు, వీరన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

### మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా



ప్రజాపక్షం/దుండిగల్: ఇందిరమ్మ ఇండ్లు సర్వే ప్రక్రియను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా గురువారంకొంపల్లిదూలపల్లి పాంతాలలో సర్వే ప్రక్రియను పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలని, అందుకు కావల్సిన వార్డు ఆఫీసర్లను మున్సిపాలిటీ వారిగా కేటాయించిన సిబ్బందితో సకలములో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీహరి మున్సిపల్ మేనేజర్ యస్.వెంకటేశం, సీనియర్ అసిస్టెంట్ యస్ రాజు, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాలు ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బాలుర వసతి గృహం 1,2 లను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హస్టల్స్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన భజనం అందించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రాంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలని సంబంధింత అధికారులకు అదేశించారు. వంటగది లో గల బియ్యం ,పప్పులను కూరగాయలు ,పరిసరాలను పరిశీలించారు. ప్రతి రోజు కొత్త మెనూ ప్రకారం వండాలన్నారు. ప్రతిరోజు టీపిన్ భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాత్ రూమ్ లు ,లైట్స్ ను పరిశీలించారు. వసతి గృహలలో ఫ్యాన్స్ లు ,లైట్ ,మేజర్ ,మైనర్ రిపేర్ పనులు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతిలో 100శాతం ఉతీర్ణత సాధించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో షెడ్యుల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం ,వర్దెన్లు రత్నం ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఇండ్ల పట్టాలు పంపిణీ

ప్రజాపక్షం/కొడంగల్ : కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలోని మెడికల్ కాలేజ్ భూబాధితులకు ప్రభుత్వ అనుమతులతో కూడిన ఇండ్ల పట్టాలను తహశీల్దార్ విజయ్‌కుమార్ అందించారు. అప్పాయిపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 19లో అసైన్డ్ భూమిలో దాదాపు 51 మంది భూబాధితులు ఉండగా అందులో ముగ్గురికి మాత్రమే ప్రస్తుతం ఇచ్చినట్లు తెలి పారు. అర్హులైన వారందరికి ఎకరాకు 10 లక్షల రూపాయలతో పాటు 125 గజాల ప్లాట్‌లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటికి ఒక్కరికి ఉద్యోగం కల్పిస్తామనే భరోసా కల్పించారు. కొడంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ రవికాంత్ చేతుల మీదుగా బాధితులకు పట్టాలను అందజేశారు. వీరితో పాటుత గ్రామ మాజీ సర్పంచ్ తదితరులున్నారు.

## సిఎం కప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గురుకుల విద్యార్థులు



ప్రజాపక్షం/శామీర్‌పేట : తెలంగాణ మైనార్టి గురుకుల పాఠశాల మేడ్చల్ బాలుర విభాగంలో సిఎం కప్‌లో భాగంగా భాస్కర్‌రెడ్డి జూనియర్ బాలుర విభాగంలో షార్ట్‌పుట్‌లో గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపల్ కృష్ణ అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలోని తెలంగాణ మైనార్టి పాఠశాలలో క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడి సురేందర్, పిఇటి వెంకటేష్, ఉపాధ్యాయ బృంధం పాల్గొన్నారు.

## మాలమహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం/శామీర్‌పేట : కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వాఖ్యలకు వ్యతిరేకంగా మాలమహానాడు రాష్ట్ర న్యాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడిలో బాగంగా శామీర్‌పేట మాలమహానాడు నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. మండల అద్యక్షుడు నాగరాజు, కందుల శ్రీనివాస్, నీరుడు బాలేష్, బందెల నరేష్, కనకాల సుధాకర్, కాళీదాస్, భరత్, ప్రకాష్, నరేష్‌లను అరెస్ట్ చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

## అనాథలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రశాంత్ జన్మదిన సం దర్భంగా అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతదక్పథంతో ముందుకు వచ్చి సాయం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో తండ్రి సురేష్ , స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా వి.శ్రీశైలం బాధ్యతలు

ప్రజాపక్షం/బంట్వారం : బంట్వారం పోలీస్‌స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాసుల శ్రీశైలం గత కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న నారాయణఖేడ్‌కు బదిలి పై వెళ్ళారు. ఆయన స్థానంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో అదరనపు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నా ఎస్ఐగా వి.శ్రీశైలం గురువారం బంట్వారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన దౌల్తాబాద్ ఎస్‌గా విధులు నిర్వహించారు.

## విద్యార్థినికి గోల్డ్ మెడల్

ప్రజాపక్షం/నాగారం : హకీంపేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈనెల 17,18 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలలో నాగారం మున్సిపాలిటీకి చెందిన సెరినిటీ స్కూల్ విద్యార్థులు 400 మీటర్ల రన్నింగ్ పోటీలలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్‌ను 9వ తరగతి చదువుతున్న చిరంజీవి గగనప్రియ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత

## కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాపక్షం/చర్లపల్లి : భారత్ గ్యాస్‌లో కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని మాజీ ఎంఎల్‌ఎ ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ కోరారు.చర్లపల్లి పారిశ్రామిక వాడ ఫేస్3లోని భారత్ గ్యాస్ కంపెనీ కార్మికులు గత రెండు రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమం మాజీ ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన కార్మికులకు మద్దతుగా సంఘీభావం తెలిపారు.

## మల్కాజిగిరి మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

### ✻ 33 మంది విద్యార్థినులకు అస్వస్థత



ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి: మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయి జన్‌తో 33 మంది విద్యార్థినులు అస్వస్థతకు గు రైన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుట్టు చప్పుడు కాకుండా బాధిత విద్యార్థినులను చికిత్స నిమిత్తం హాస్టల్ వార్డెన్, పాఠశాల ప్రిన్సిపాల్‌లు ఆస్ప త్రికి తరలించి ఈ విషయాన్ని బయటకు రా కుండా దాచి పెట్టటంతో ఆలస్యంగా స్థానిక బిజెపి నాయ కులు ఆస్పత్రికి చేరుకొని నిలదీసారు. వివరాల్లోకి వెళితే.?నాగారంలోని మల్కాజిగిరి మైనారిటీ గురుకుల పాఠశాలలో గురువారం మధ్యాహ్నం విద్యార్థినులు చికెన్ కర్రీతో చేసిన వంటకాలను అక్కడి 450 మం ది తిన్నారు. ఆ తర్వాత కాసేపటికే ఒక్కరొక్కరిగా విద్యార్థినులకు వాం తులు, కడుపు నొప్పి వస్తోందని చెప్పటం, వారి సంఖ్య 33 మందికి చేరింది. వెంటనే ఆందోళనకు గురైన హాస్టల్ వార్డెన్, పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందితో కల్సి చికిత్స నిమిత్తం ఘట్‌కేసర్‌లోని అర్బన్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉన్న 9 మ ంది విద్యార్థినులను ఇన్‌పేషంట్‌గా అడ్మిట్ చేసుకొని చికిత్సలందిస్తున్నారు. విషయం బయటకు పొక్కటంతో స్థానిక మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకొని హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్‌ను నిలదీసి రోజుకు ఓ ప్రాంతంలోని ప్రభుత్వ హాస్టళ్లల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకొంటున్నా ఎందుకు జాగ్రత్తలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనను ఎం దుకు దాచి పెట్టారని ప్రశ్నించగా విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలియచేసామని ప్రినిపాల్, వార్డెన్‌లు చెప్పారు.

## క్లినిక్ చిన్నగా..వైద్యం పెద్దగా!

### నవాబుపేట్ మండలంలో రెండు ఆర్ఎంపి క్లినికల్ సీజ్!!



ప్రజాపక్షం/నవాబుపేట్ : అనుమతులు లేకుండా ఆర్ఎంపీ పరిమితికి మించి వైద్యం అం దిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు కాబట్టి పరిమితికి మించి వైద్యం అందించోద్దని నవాబుపేట్ మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్ అన్నారు. డిఎంహెచ్ఓ వెంకటరవణ ఆదేశాలను సారం గురువారం మండల కేం ద్రంలోని ఆర్ఎంపి క్లినిక్ లను తనిఖీలు చేసి రెండు క్లినిక్ లను సీజ్ చేశానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఆర్ఎంపీ అంతకన్నా తక్కువ విద్యా అర్హత కలిగి ఏక ంగా ఎంబీబీఎస్ డాక్టర్లను మించి పోయారంటూ అన్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని శ్రీసాయికృప, రుక్మిణి, అంబికా, పుల్ మామిడి గ్రామంలోని ఓ క్లినిక్ లను తనిఖీ చేశామన్నారు. ఇందుకు ఓ క్లినిక్ తప్ప మిగతావారు విద్యా అర్హత లేకుండా ఎంబీబీఎస్ ప్రాక్టీస్ చేస్తారా అంటూ ప్రశ్నిం చారు. ఎంబీబీఎస్ చదివిన వారు కూడా ఇలా ఒక్కో క్లినిక్ లో 4 నుంచి 6 బెడ్లు వేసి క్లినిక్లు నడిపించేందుకు జంకుతున్న మీరు మాత్రం ఏకంగా క్లస్టర్ దవాఖాలను మించి పోయారని మండి పడ్డారు. తనిఖీ చేసిన నాలుగు క్లినిక్ లకు డీఎంహెచ్ ఓ అనుమతి ఫార్మసీ పర్మిషన్ లేకుండా క్లినిక్ లు నడుపుతారా అంటూ ప్రశ్నించారు. ఏవి యాంటీబయాటిక్ వాడి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారన్నారు. పుల్ మామిడి గ్రామంలోని ఓ క్లినిక్ నీ, మండల కేంద్రంలోని రుక్మిణి క్లినిక్లను సీజ్ చేశామని అన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు

### సిఎంకు స్థానిక ఎమ్మెల్యే మర్రి వినతి



ప్రజాపక్షం/మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలంటూ స్థానిక శాసనసభ్యుడు మర్రి రాజ శేఖరరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంతర్‌రెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఆర్‌కె పురం ఫ్లైఓవర్ బ్రిడ్జిని విస్తరించటం, సమగ్రమైన డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయటం, మంచి నీటి సరఫరాను మరింత మె రుగు పరచటం, వక్ఫ్‌బోర్డు రిజిస్ట్రేషన్లను నిలిపి వేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవటం లాంటి సమస్యలను ఆయన వివరించారు. మల్కాజిగిరి ఈసిఐఎల్, రాంపల్లిలాంటి నివాస ప్రాంతాల నుండి హైటెక్‌సిటీ, సికింద్రాబాద్‌లాంటి ప్రాంతాలకు చేరుకొనేందుకు ప్రధాన వారధిగా ఉన్న ఎటిసి మార్గంలోని ఆర్‌కె పురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రేయింబవళ్లు వేలాది వాహనాలు రాకపోకలు చేస్తున్నందున తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న సమస్య పరిష్కార దశిగా ఈ బ్రిడ్జిని విస్తరించటంతో పాటు మరో నూతన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే కోరారు. గౌతంనగర్ డివిజన్‌లో మంచి నీటి సమస్య ఇప్పటికీ తీవ్రంగా ఉందని, ఈ సమస్య పరిష్కారానికి మహేంద్రహిల్స్ వద్ద ప్రస్తుతం న్న రిజర్వాయర్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో మరో 5 ఎంఎల్‌ఆర్‌సిసి గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్‌ను నిర్మించాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలోని జిహెచ్‌ఎంసి రెండు సర్కిళ్లలోని 9 డివిజన్లలో ఉన్న చెరువులు సుందరీకరణ, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినా జాప్యానికి కారణమవుతున్న కోర్టు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్దతో చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా దోమల నివారణ, అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు, చెరువుల సుందరీకరణ చర్యలు తీసుకోవాలని కోరారు.

### మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యలపై వినతి

ప్రజాపక్షం/అల్వాల్ : మల్కాజిగిరి నియోజకవర్గం మెట్రో రైల్ డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మల్కాజిగిరి ప్రజలకు అందుబాటులోకి మెట్రో రైల్ ప్రాజెక్టు సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మచ్చ బొల్లారం డివిజన్‌లోని గ్రీన్‌లాండ్స్ కాలనీ గంగ ఎవెన్యూ శ్రీనివాస కాలనీ శాన్వి ఫై హోమ్స్ ఎంఈ ఎస్ కాలనీ ఎం హెచ్ ఆర్ వివిధ కాలనీలలో తీవ్రమైన డ్రైనేజీ వాటర్ చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి కండ్లకోయ్య వరకు సుమారు 22 కిలోమీటర్లు తార్నాక నుండి కీసర వరకు 20 కిలో మీటర్లు బోయినపల్లి నుండి గండి మైసమ్మ వరకు 21 కిలోమీటర్లు జేబీఎస్ నుండి షామీర్‌పేటకు 22 కిలోమీటర్లు మెట్రో రైల్ కనెక్టివిటీని రవాణా సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ జొన్న బండ సర్వేనెంబర్ 582, 583 గల 55 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, వాటిపై చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

## మాసం వ్యర్థాల సేకరణకు వేలం ప్రకటన

### తాండూరు మున్సిపల్ కమీషనర్ విక్రమ్‌సింహరెడ్డి

ప్రజాపక్షం/తాండూరు: తాండూరు పట్టణంలో 202425ఆర్థిక సంవత్సరానికి గాను మాసం వ్యర్థాల సేకరణ రవాణకు గాను బహిరంగా వేలం ప్రకటన విడుదల చేసినట్లు తాం దూరు మున్సి పల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తాం దూరు పట్ట ణంలో ప్రతి రోజు బేనిష్, చికెన్, మాసం, ఫిష్ వ్యర్థాలను సేకరిం చు టకు రవాణచేయ డానికి గాను అనుభం కలిగిన సంస్థలు, ఏజన్సీల నుండి దరఖాస్తులను కోరిన ట్లు తెలిపారు. ఆసక్తి కల్గిన సంస్థలు, ఎజన్సీలు తాండూరు మున్సిపల్ కమీషనర్ పేరిటా రూ.5000లు బ్యాక్ డిడిలు తీసి రుడి పత్రాలను జతపర్చి ఈ నెల 27న సాయంత్రం 4గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలో దాఖాలు చేయా లని కోరారు. ఈ బహిరంగా వేలం ఈ నెల 28న ఉదయం 11గంటలకు మున్సిపల్‌మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పా ల్గొనే వారు రూ.లక్ష నగదు లేదా డిడి అందిం చాల్సి ఉంటుదని పేర్కొన్నారు.

## నోటీసులు సరే..కూల్చివేతలు ఎప్పుడు?



ప్రజాపక్షం/దుండిగల్: దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి దూలపల్లి లింగయ్య చెరువులో ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లలో నిర్మాణాలు జరుగుతున్నాయని,వార్త కథనాలు వచ్చిన ఆకీలక అధికారి అడ్డుపడుతూ కూల్చివేతలని అడ్డుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. చెరువులు కుం టలు కబ్జాలు జరుగుతున్న ఇరిగేషన్ అధికారులు నోటీసులు అందజేసిన రెవెన్యూ పరిధిలో చక్రం తిప్పుతున్న ఆకీలక అధికారి కాలయాపన చేస్తూ కూల్చివేతలు చేపట్టడం లేదు. లింగయ్య చెరువు సర్వేనెంబర్ 21లో ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ ప్రాంతాలను కాపాడే వారే కరువు అవడ ంతో చెరువుకు సంబంధించిన స్థలాల్లో ప్లాట్లుగా విభజించి లక్షల వరకు అ మ్ముతున్నారని ఆఅధికారి పూర్తి సహాయ సహకారాలతోనే నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అ అధికారిపై సమగ్ర విచారణ జరిపి ఉన్నత అధికారులు చర్య చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## అహ్మాద్‌గూడకు రెండు సిటీ బస్సులు



ప్రజాపక్షం/మల్కాజిగిరి :అహ్మాద్ గూడ ప్రాంతానికి ఇసిఐఎల్ నుండి ఆర్‌టిసి సిటీ బస్సుల సంఖ్యను పెంచాలని స్థానికులు టిఆర్ఎస్ నేత శ్రీనివాస్, ఫేస్2 అధ్యక్షుడు శ్రీహరి గౌద్, ఫేస్ 1 అధ్యక్షుడు షేక్ సాయి నాథ్‌లు కుషా యిగూడ ఆర్టీసీ మేనేజర్‌కు గురువారం వినతిపత్రం సమర్పి ంచారు. అ హ్మాద్‌గూడలో రాజీవ్ గృహకల్ప నివాస గృహాలతో పాటు ఇటీవల నిర్మించిన డబుల్ బెడ్ రూంలలో నివాసితుల సంఖ్య పెరిగిందని, ఈ ప్రాంతం తో పాటు సమీప బస్తీల్లో నివసించే ప్రజలు నగరానికి చేరుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుషాయిగూడ మేనేజర్ సోమవారం నుండి అదనంగారెండు సిటీ బస్సులను ప్రారంభిస్తామని తెలిపారు.

## మూతపడిన ఎంఆర్‌సి కార్యాలయం



ప్రజాపక్షం/కొడంగల్ : విద్యాశాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని గత కొన్ని రోజులుగా ఉద్యోగులు సమ్మె బాట పట్టడంతో కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని మండల విద్యావనరుల కార్యాలయం మూతపడింది. కొడంగల్‌లో విద్యావ్యవస్థ బ్రష్టుపట్టడమే కాకుండా ఉపాధ్యాయులు కూడా కనీసం కార్యాలయాన్ని తెరవని పరిస్థితి నెలకొందని పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో మధ్యాహ్నం 2 గంటలకు విద్యావనరుల కేంద్రానికి తాళం వేసినట్లు తెలిపారు.మండలంలో ఏ పాఠశాలలో ఇబ్బందులు ఉన్న ఎంఇఒ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. కాని ఎంఇఒ కార్యాలయమే మూత పడి ఉంటే సమస్యలు ఎవ్వరికి దృష్టికి తీసుకెళ్లలో అర్థం కావడం లేదని మండల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలోనే అధికారుల నిర్లక్ష్యంనిండు కుండాల కనిపిస్తుంటే మారుమూల గ్రామాలలోని పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు అర్థం అవుతుందని తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఎస్ఎస్ఎ ఉద్యోగులు విధులలో ఉంటే వారు కార్యాలయంలో ఉంటు పలు పాఠశాలల నిర్వహణపై శ్రద్ధ వహించేవారంటున్నారు. సంబంధిత అధికారులు విద్యావ్యవస్థపై నిఘాను ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కారించే విధంగా చర్యలు తీసుకోవాలని కొడంగల్ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి



### సీనియర్ సంచాలకులు వెంకటేశ్

ప్రజాపక్షం/ నిజాంపేట్ : సాంకేతిక రంగాల్లో విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలని సిలికాన్ ల్యాబ్స్ సంస్థ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ సంచాలకులు ఎన్.వెంకటేశ్ సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలోని విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. మైక్రో ఎలక్ట్రానిక్స్, ఆటోమేషన్, కంప్యూటింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్స్ రంగాల్లో ఇటీవలి పోకడలు ఇతివృత్తంగా జరుగుతున్న ఈ సదస్సుకి ఐఈఈఈ హైదరాబాద్ విభాగం, మ్యాథ్స్ వర్క్స్ సంస్థలు సాంకేతిక ప్రయోజకులుగా వ్యవహరించాయి. ఈ కార్యక్రమానికి సిలికాన్ ల్యాబ్స్ సంస్థ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ సంచాలకులు ఎన్.వెంకటేశ్, ఎన్ఐటిక్వాలికట్ ఈసిఈ ఆచార్యులు డాక్టర్ ఎస్ ఎమ్ సమీర్‌లు విచ్చేసి సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు క్వాంట్యమ్ కంప్యూటింగ్, 5జి/ 6జి సాంకేతికలు వంటి రంగాలను పరిశీలించి నైపుణ్యాన్ని పెంచుకోవాలని, ఆయా రంగాల పురోగతికి దోహదం చేయాలని సూచించారు. కళాశాలలోని నృత్య తరంగ్ విద్యార్థి కూటమి సభ్యులు తమ శాస్త్రీయ నృత్యంలో సభాసదులను స్వాగతించారు. ప్రస్తుత సదస్సుకి యూఎస్ఎ, బంగ్లాదేశ్, శ్రీలంక, దక్షిణ కొరియా, పాకిస్థాన్, ఖతార్, ఇటలీతో సహా భారతదేశంలోని పదహారు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 785 పరిశోధనా పత్రాలను సమర్పించగా వాటిలో 9 విభాగాల్లో 143 పత్రాలను సదస్సులో నివేదించడానికి ఎంపిక చేసినట్లు సదస్సు ప్రధాన అధ్యక్షుల్లో ఒకరైన విఎన్ఆర్ విజెఐఈటి విద్యార్థి పురోగతి డీన్, ఈసిఈ ఆచార్యులు డాక్టర్ వై.పద్మశాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానాధ్యక్షులు సత్యనారాయణ, విజయలత, క్లిఫ్ కుస్‌మాల్, కోడె దుర్గాప్రసాద్, డివిన్ రావు, సిడి నాయుడు, చెన్నకేశవ రావు పాల్గొన్నారు.

## బారికేడ్లను బహుకరించడం అభినందనీయం

### తాండూరు డిస్‌పి బాలకృష్ణారెడ్డి




ప్రజాపక్షం/తాండూరు : ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తాండూరు డిస్‌పిబాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణం లోని తాండూరు ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు జూనియర్ కళాశాలల అసోసియేషన్ ఆద్వర్యాన ట్రాఫిక్ నియంత్రణ కోసం 20భారికేడ్లను పోలీసు శాఖకు అందజేశారు. ఈ సందర్భంగా తాండూరు డిస్‌పి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రతిష్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లా డుతూ తాండూరు పట్టణ సిఐ సంతోష్‌కుమార్ వినతి మేరకు పట్టణంలో ట్రాఫిక్ నియ ంత్ర ణలో భాగంగా 20నుండి 30భారీ కేడ్లను అందించడం జరిగిందన్నారు. ఈ ప్రమాదా లను అరికట్టాలంటే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. కళాశాల, పాఠశాలలో సమ యాలలో లారీలను నియంత్రిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సంఘం అధ్యక్ష,కార్యదర్శులు రవిందర్‌రెడ్డి,మోహన కృష్ణ, అగ్గనూర్ కిరణ్ కుమార్, వెంకట్‌రెడ్డి, ఇందూరు రాములు, ప్రైవేటు కళాశాలల యాజమాన్య సభ్యులు రంగరావు, నరేందర్,పర్యాదరామకృష్ణ, సంగీత,ఆనంద్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

